ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 31.0 | కనిష్ఠం : 23.0

ANDHRAJYOTHY

3




నారాయణపేట

జిల్లా వార్తలు

బుధవారం 5 నవంబరు 2025

నగరపాలికకు.. మహర్దశ



మహబూబ్‌నగర్ నగరం వ్యూ

- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం రూ. 603 కోట్లు కేటాయింపు
- తాగునీటి సరఫరా పథకాల అభివృద్ధికి రూ.220.94 కోట్లు మంజూరు
- ఈ రెండు పనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఖర్చు
- ఇప్పటికే అమృత్ పథకం కింద చేపడుతున్న తాగునీటి పథకాల అభివృద్ధి పనులు
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో దూరం కానున్న మురుగు నీటి అవస్థలు

మహబూబ్‌నగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పాలమూరు నగరపాలికకు మహర్దశ పట్టనుంది. జనభా రోజు రోజుకూ పెరుగుతుండటం, నగరం విస్తరిస్తున్నా.. సౌకర్యాలు తగ్గట్లుగా లేకపోవడంతో ప్రజలు కొంత ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కీలకమైన రెండు వ్యవస్థలకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో నగరపాలక సంస్థకు భారీ మొత్తంలో నిధులు విడుదలయ్యాయి. పాలమూరు మునిసిపాలిటీ నుంచి అప్‌గ్రేడ్ అయిన తర్వాత ఇంత భారీ మొత్తంలో నిధులు విడుదల కావడం ఇదే మొదటిసారని చెప్పొచ్చు. మహబూబ్‌నగర్ నగరంలో 2011 జనాభా లెక్కల ప్రకారమే సుమారు 2.17 లక్షల జనాభా ఉంది. దాదాపు 15 ఏళ్లు కావడంతో ఆ జనాభా రెట్టింపు అయ్యి ఉంటుంది. కానీ ఇప్పటివరకు తాగునీటి వ్యవస్థ సరిగా లేదు. ఎక్కడో ఒక చోట నిత్యం పైపులు పగిలిపోవడం, పాత వ్యవస్థ కావడంతో తరచూ మరమ్మతులకు గురవుతోంది. ఇటీవల సుమారు 10 రోజులకుపైగా కొన్ని కాలనీల ప్రజలకు మిషన్ భగీరథ నీరు రాలేదు. మిషన్ భగీరథ పనుల సమయంలో ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్మించినప్పటికీ.. కొన్నిచోట్ల పాత పైప్‌లైన్ వ్యవస్థను తొలగించలేదు. ఈ కారణంగానే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇటీవల రాంరెడ్డిగూడ వద్ద అలాంటి మరమ్మతే జరిగింది. ఈ వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ఎంపీ డీకే అరుణతో కలిసి.. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిశారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డి.. ఇతర ఉన్నతాధికారులతో నిత్యం ఫాలోప్ చేయడంతో మహబూబ్‌నగర్ నగరపాలిక సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో తాగునీటి సరఫరా పథకాల అభివృద్ధికి రూ. 220.94 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.139.98 కోట్ల ఖర్చు భరించనుండగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.60.01 కోట్లు

(మిగతా 4లో)

క్లస్టర్ అభివృద్ధికీ ప్రతిపాదనలు..

గతంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పాలమూరు క్లస్టర్ ఏర్పాటు చేశారు. జడ్చర్ల, భూత్పూరు మునిసిపాలిటీలను కలుపుకుని.. అభివృద్ధికి నిధుల కోసం రూ. 978.48 కోట్లతో ప్రతిపాదనలు అందజేశారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్స్ కింద ఈ నిధులు సమకూర్చాలని కేంద్ర హౌజింగ్, అర్బన్ ఎఫైర్స్ మంత్రి మనోహర్‌లాల్ కట్టర్‌ను కోరారు. ఈ ప్రతిపాదనలు కూడా ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయి. ఇందులో ప్రధానంగా లాస్ట్ కిలోమీటర్ కనెక్టివిటీ, బస్ ర్యాపిడ్ సిస్టం, ఎలక్ట్రిక్ బస్సులు, ఈ రిక్షాలు, సిటీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలి. రోడ్ల పక్కన సేఫ్టీ ఫుట్‌పాత్‌లు, సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేసి, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటుతారు. నగరాల్లో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ప్రతీ మండలం నుంచి మరో మార్గం ఉండేలా రోడ్లను అభివృద్ధి చేస్తారు. రద్దీగా ఉండే జంక్షన్ల విస్తరణ, ప్రతీ జంక్షన్ వద్ద హైమాస్ట్ లైట్లు, సిగ్నల్స్ అందుబాటులోకి తెస్తారు. విద్య, వైద్యం, ఉపాధి, సాంస్కృతికం, క్రీడలు, కమ్యూనిటీ సెంటర్లు, ఆడిటోరియాలు, హెల్త్ సెంటర్లు, లైబ్రరీలు, హెల్త్ సెంటర్లు, పార్కులు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, యువతకు స్వయం ఉపాధి కల్పించేలా స్టార్టప్ ఇంక్యుబేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తారు. క్రీడా మైదానాలు, ఫంక్షన్ హాల్స్‌ను నిర్మిస్తారు. గ్రీన్‌బెల్టు అభివృద్ధి చేసి.. ఉద్యాన వనాలు, తోటలు, అడవుల అభివృద్ధితో పర్యావరణాన్ని మెరుగుపరిచే ప్రతిపాదనలు ఉన్నాయి. అయితే వీటికి సంబంధించి ఇప్పటివరకు ప్రతిపాదనల దశలోనే ఉండగా.. నిధులకు సమయం పట్టే అవకాశం ఉంది.

రెండేళ్లలో తెలంగాణలో పాలమూరుకే ఎక్కువ నిధులు

- కార్పొరేషన్‌కు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ
- నిధులు మంజూరు.. త్వరలోనే టెండర్లు
- 24 గంటలు పాలమూరు అభివృద్ధి, సంక్షేమంపైనే ధ్యాస
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

4



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పత్తిని ఆరబెట్టుకొని తేవాలి

- కలెక్టర్ విజయేందిర బోయి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): పత్తి తేమ 8 నుంచి 12 శాతం ఉంటేనే మద్దతు ధర లభిస్తుందని, రైతులు ఆ మేరకు తేమ ఉండేలా ఆరబెట్టుకొని విక్రయానికి తేవాలని కలెక్టర్ విజయేందిరబోయి చెప్పారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కాటన్ మిల్లు యజయానులు, సీసీఐ, మార్కెటింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ నెల 6న రాష్ట్ర జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ కొనుగోళ్లు మూసివేయాలని పిలుపు నిచ్చిన నేపథ్యంలో మిల్లు యాజమానులతో కలెక్టర్ ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం 2025-26 కాటన్ సీజన్‌కు సంబంధించి ఎల్1, ఎల్ 2, ఎల్ 3 కింద విభజించబడిన కాటన్ మిల్లులు వెంటనే ప్రారంభించాలని సీసీఐ అధికారులకు సూచించారు. మిల్లులను మూయకూడదన్నారు. రైతులు తమ పత్తిని అమ్ముకునేందుకు ముందుగానే స్లాట్ బుక్ చేసుకున్నారని, వారికి ఇబ్బంది కలుగకుండా చూడాలని సూచించారు. జిల్లాలో 5 మిల్లులు ఉన్నాయని, నాలుగు ప్రారంభం అయ్యాయని చెప్పారు. ఆ ఒక్క మిల్లు కూడా వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సీసీఐ అధికారులను ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, ఆర్‌డీఓ నవీన్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, మార్కెటింగ్ ఏడీ బాలమణి, జిన్నింగ్ మిల్లు ఓనర్లు, మార్కెట్ కమిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కంది, ఉలువ పంటలు ధ్వంసం

- రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు

నవాబ్‌పేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కంది, ఉలవ పంటలు ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు నవాబ్‌పేట ఎస్ఐ విక్రం తెలిపారు. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కన్మన్‌కాల్వకు చెందిన గోపాల్‌కు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 30, 31, 32లలో 3.9 ఎకరాల భూమి ఉంది. అందులో కంది, ఉలువ పంటలను సాగు చేశాడు. ఈ నెల 2న మధ్యాహ్న సమయంలో గ్రామానికి చెందిన రామాచారి, నరేందర్, రాఘవేందర్‌రావు, సువర్ణ, మహేశ్ తదితరులు పొలంలోకి వచ్చి పంటను దున్ని, ధ్వంసం చేశారు. బాధితుడు గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

హత్యాయత్నం కేసులో.. ఇద్దరి రిమాండ్

- దామరగిద్ద మండలం పిడెంపల్లికి చెందిన భీమకోళ్ల కిష్టప్ప, గోపాల్ అరెస్టు

5

ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

- 72 గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు
- నిందితుల అరెస్టు, రిమాండ్‌కు తరలింపు
- వెల్లడించిన వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్

4

నెరవేరనున్న ఆకాంక్ష



దక్షిణమధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవకు వినతి పత్రం ఇస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

- ఊట్కూర్‌ను క్రాసింగ్ రైల్వే స్టేషన్‌గా అప్‌గ్రేడ్ చేయాలని దక్షిణ మధ్య రైల్వే జీఎంకు వినతి
- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

ఊట్కూర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఊట్కూర్ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ఊట్కూర్ రైల్వే స్టేషన్ ఏర్పాటు కల నెరవేరనున్నదని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లో దక్షిణమధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో ఊట్కూర్ రైల్వే స్టేషన్ ఏర్పాటు గురించి మాట్లాడారు. అక్కడ క్రాసింగ్ రైల్వే సేన్ ఏర్పాటు ఆవశ్యకత గురించి మంత్రి జీఎంకు వివరించారు. నారాయణపేట-వికారాబాద్ జిల్లాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వికారాబాద్-కృష్ణ రైల్వే లైన్ పనుల భూసేకరణ కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.438 కోట్లు కేటాయించినట్లు గుర్తు చేశారు. 122 కిలో మీటర్ల ఈ రైల్వే లైన్ కృష్ణ, మక్తల్, నారాయణపేట, దామరగిద్ద, బలంపేట, దౌల్తాబాద్, కొడంగల్, పరిగి ద్వారా వికారాబాద్ వరకు ఉంటుందని, అలైన్‌మెంట్‌లో భాగంగా ఊట్కూర్ కూడా ఒక స్టేషన్‌గా గుర్తించడం జరిగిందని తెలిపారు. అయితే దీనిని క్రాసింగ్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా 30 గ్రామాలకు చెందిన 60 వేల మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుందని గుర్తు చేశారు. ఆయా గ్రామాల ప్రజలు జీవనోపాధి కోసం వివిధ ప్రాంతాలకు రావడానికి సులువు అవుతుందని అన్నారు. దీనిపై జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ సానుకులంగా స్పందిస్తూ, అప్‌గ్రేడ్ చేయిస్తామని హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జీఎం కోట్ల ఉదయ్‌నాథ్, రైల్వే కార్యదర్శి శ్రీనివాస్, ఊట్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యజ్ఞేశ్వర్‌రెడ్డి, నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి దందాపై.. పంజా



దామరగిద్ద పరిసర పొలాల్లో గంజాయి సాగుపై నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు చేస్తున్న పోలీసులు

- నారాయణపేట జిల్లాలో మూడేళ్లలో 11 కేసుల నమోదు
- మహారాష్ట్ర, కర్ణాటక నుంచి జిల్లాలోకి తెచ్చి విక్రయం
- కొత్త ఎస్పీ రాకతో దాడులు

నారాయణపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): గంజాయి వ్యాపారంపై పోలీసులు పంజా విసురుతున్నారు. మూడేళ్లుగా గుట్టుగా సాగిన దందా అంతర్రాష్ట్ర ముఠాను నారాయణపేట పోలీసులు రట్టు చేయడంతో వారి గుండెల్లో గుబులు పట్టుకుంది. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి నారాయణపేట జిల్లా సరిహద్దుల గుండా గంజాయిని తీసుకొచ్చి, జిల్లాలో విక్రయిస్తున్నారు. రూ.10 పది వేలకు కిలో గంజాయిని కొని, చిన్న చిన్న ప్యాకెట్లు చేసి విక్రయించడం ద్వారా రూ.50 వేల వరకు ఆర్జిస్తున్నారు. దానికి యువత బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

గుట్టుచప్పుడు కాకుండా విక్రయాలు

నారాయణపేట జిల్లా కార్ణటక రాష్ట్ర సరిహద్దులో ఉండటంతో కర్ణాటక రాయిచూర్, యాదగిరి, సైదాపూర్, గుర్మిట్కల్, గుంజనూర్‌తో పాటు మహారాష్ట్రలోని సోలాపూర్ నుంచి జిల్లాలోకి గంజాయి ప్యాకెట్లు సరఫరా అవుతున్నాయి. గంజాయి సేవనంతో పాటు సిగరెట్‌లో కలుపుకుని తాగుతున్నారు. జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్, మడిఏరియా, పళ్లబ్రిడ్జి క్రాంసింగ్, ఈద్గా పరిసరాలు, బీసీ కాలనీ, సింగారం చౌరస్తా తదితర ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్నాయి. జిల్లాకు కొత్త ఎస్పీ వినీత్ రాకతో పోలీసులు గంజాయి దందాపై కొరఢా ఝుళిపిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాలలో నిషేధిత గంజాయిని సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా సభ్యులు పది మందిని సోమవారం అరెస్టు చేశారు. దాంతో గంజాయి వ్యాపారుల్లో దడ పుట్టుకుంది. ఇకనైనా ఈ దందాకు చెక్ పడుతుందేమో చూడాలి.

11 కేసులు.. 22 మంది అరెస్టు

జిల్లాలో మూడేళ్లలో గంజాయి దందాపై 11 కేసులు నమోదయ్యాయి. 2022లో మూడు కేసులు నమోదు చేసి, నలుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి 950 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 2024లో మూడు కేసులు నమోదు కాగా, మరో నలుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి 1.53 కేజీల ఎండిన గంజాయి, 89 మొక్కలు, ఈ ఏడాది 5 కేసులు నమోదు కాగా, పద్నాలుగు మందిని అరెస్ట్ చేసి.. 12.254 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దాంతో పాటు రూ.10 వేల నగదు, పది సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లు సీజ్ చేశారు.

కఠిన చర్యలు తప్పవు

గంజాయి రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవు. యువత భవిష్యత్తును చెడగొట్టే మాదకద్రవ్యాల నుంచి సమాజాన్ని రక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత. సోమవారం అంతర్రాష్ట్ర ముఠాను పట్టుకున్నాం. మాదకద్రవ్యాల సమాచారం తెలిస్తే టోల్‌ఫ్రీ నెంబరు 1908 లేదంటే 100 డయల్ చేసి సమాచారం ఇవ్వాలి.

- వినీత్, ఎస్పీ, నారాయణపేట

అన్ని మిల్లుల్లో.. పత్తి కొనుగోలు చేయాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీను

నారాయణపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను చెప్పారు. తెలంగాణ కాటన్ జిన్నింగ్ మిల్లుల సంఘం మార్కెట్ యార్డులలో మిల్లులు, ప్రైవేటు కొనుగోళ్లను ఈ నెల 6న మూసివేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో అదనపు కలెక్టర్ కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యజమానులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 7 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని చెప్పారు. వాటిలో 5 మిల్లుల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. మిగతా 2 మిల్లుల్లో కూడా కొనుగోళ్లు చేయాలని సీసీఐ సంస్థ ప్రతినిధులను కోరారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సీపీఓ యోగానంద్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

- నారాయణపేట ఎస్పీ వినీత్



క్రైం రివ్యూ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎస్పీ వినీత్

నారాయణపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ కేసులు, దర్యాప్తు నాణ్యత, నేరాల నియంత్రణపై చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ డా.వినీత్ పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమ శిక్షణ రాహిత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వర్తించాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సీఐలు శివశంకర్, రామ్‌లాల్, రాజేందర్‌రెడ్డి, సైదులు, ఎస్ఐలు పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు రివార్డులు

నారాయణపేట టౌన్ : జిల్లాలో ఇటీవల గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను పట్టుకొని వారి నుంచి పెద్ద మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితులను జైలుకు పంపిన పోలీసు అధికారులకు ఎస్పీ డాక్టర్ వినీత్ మంగళవారం రివార్డులు అందించారు. రివార్డులు అందుకున్న మక్తల్ సర్కిల్ టాస్క్‌ఫోర్స్ పోలీసు సీఐ రామ్‌లాల్, ఎస్ఐలు పురుషోత్తం, ఎస్.ఎం.నవీద్, హెచ్‌సీ గోప్యనాయక్, పీసీలు రాఘవేందర్, రామస్వామి, అశోక్‌కుమార్, శ్రీ కాంత్, భానులను ఎస్పీ అభినందించారు.

ఉమ్మడి జిల్లాలో వర్షం

- మరికల్‌లో 56 మిల్లీ మీటర్ల వర్షపాతం

5



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చికెన్ సెంటర్స్ అసోసియేషన్

నేటి చికెన్ ధరలు

ఫామ్ లైవ్	: 120.00
హోల్ సేల్	: 129.00
డ్రెస్డ్	: 203.00
స్కిన్ లెస్	: 231.00

వ్యక్తి అదృశ్యం

- పాలమూరులో ఘటన

నవాబ్‌పేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యమైన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, ఎస్ఐ విక్రం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నవాబ్‌పేట మండలం కాకర్లపాడ్ గ్రామానికి చెందిన అంజనేయులు కొంతకాలంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రిక్షా నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. గత నెల 18న ఉదయం 5 గంటలకు ఇంటి నుంచి వెళ్లిన అతడు తిరిగి రాలేదు. అప్పటి నుంచి కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. భార్య లక్ష్మమ్మ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

8 యూనిట్ల ద్వారా జల విద్యుత్ ఉత్పత్తి

ఆత్మకూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రియదర్శిని జూరాల ఎగువ దిగువ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లోని 8 యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నట్లు ఎస్ఈ శ్రీధర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎగువ కేంద్రంలో 4 యూనిట్ల ద్వారా గడిచిన 24 గంటల్లో 2.807 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు. ఇప్పటి వరకు 478.205 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యింది. దిగువ జూరాల కేంద్రంలో నాలుగు యూనిట్ల ద్వారా 2.925 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయగా, ఇప్పటి వరకు 467.797 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయినట్లు ఎస్ఇ తెలిపారు.

9న ఉమ్మడి జిల్లా వాలీబాల్ జట్ల ఎంపిక

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లా వాలీబాల్ మహిళ, పురుషుల జట్ల ఎంపికలు ఈ నెల 9న మహబూబ్‌నగర్ స్టేడియం మైదానంలో నిర్వహించనున్నట్లు వాలీబాల్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్‌హనీఫ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన జట్లు మేడ్చల్ మాల్కాజ్‌గిరిలో ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్న 8వ రాష్ట్రస్థాయి సీనియర్ వాలీబాల్ టోర్నీలో పాల్గొంటాయని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు 9న ఉదయం 8:30 గంటలకు కోచ్ పర్వేజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నవీరయ్యలకు రిపోర్టు చేయాలని సూచించారు.

సాఫ్ట్ స్కిల్స్‌తో ఉద్యోగావకాశాలు

- ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి

పాలమూరు యూనివర్సిటీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : సాఫ్ట్ స్కిల్స్‌ను మెరుగుపరుచుకుంటే మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయని పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాలలోని ఆర్థిక శాస్త్రం విభాగంలో రిలయన్స్ ఫౌండేషన్, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సాఫ్ట్ స్కిల్స్ లర్నింగ్ ప్రోగ్రాంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫ్ట్ స్కిల్స్‌లో నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. రిలయన్స్ ఫౌండేషన్ యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.కృష్ణయ్య, విభాగాధిపతి డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ జిమ్మి కాటన్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులో పురుగుల బియ్యం



మొలచింతలపల్లి గ్రామంలోని రేషన్ షాప్‌లో నిల్వ ఉన్న బియ్యం

కొల్లాపూర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండల పరిధిలోని మొలచింతలపల్లి గ్రామంలోని 20 నెంబర్ రేషన్ షాప్‌లో పురుగులున్న బియ్యం పంపిణీ చేయడంపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. షాపులో పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యాన్ని మంగళవారం సీపీఐ మండల కార్యదర్శి తుమ్మల శివుడు పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముక్కిపోయిన, పురుగులున్న బియ్యాన్ని పంపిణీ చేయడం సరికాదన్నారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని కోరారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యాన్ని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

స్టేజీలో నిలువని బస్సులు

- ఫర్దిపూర్ విద్యార్థుల రాస్తారోకో
- కర్నూల్ రహదారిపై స్తంభించిన రాకపోకలు

అయిజ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : తమ గ్రామ స్టేజీలో బస్సులను నిలపడం లేదంటూ జోగుళాంబ గద్వాల జిల్లా, అయిజ మునిసిపాలిటీ పరిధిలోని ఫర్దిపూర్ గ్రామ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. గ్రామంలోని కర్నూలు, రాయిచూర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ శ్రీనివాసరావు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామ స్టేజీలో బస్సులను ఆపకపోవడంతో తాము సకాలంలో తరగతులకు హాజరు కాలేకపోతున్నామని పాఠశాల, కళాశాలల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆలస్యంగా వెళ్తే అధ్యాపకులు, ఉపాధ్యాయులతో చీవాట్లు తనాల్సి వస్తోందన్నారు. రాస్తారోకోతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. దీంతో ఎస్ఐ శ్రీనివాసరావు కర్నూల్, గద్వాల డిపోల మేనేజర్లకు ఫోన్ చేసి మాట్లాడారు. విద్యార్థుల కోసం గ్రామ స్టేజీల వద్ద బస్సులను తప్పనిసరిగా నిలపాలని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించినట్లు విద్యార్థులకు ఎస్ఐ చెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

కబడ్డీలో తలుపునూరు విద్యార్థిని ప్రతిభ



కబడ్డీలో ప్రతిభ చూపిన విద్యార్థిని పావని

రేవల్లి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు వనపర్తి జిల్లా, రేవల్లి మండలంలోని తలుపునూరు విద్యార్థిని పావని ఎంపికయ్యింది. ఆమె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతోంది. గత నెల 16, 17 తేదీల్లో వనపర్తి జిల్లాలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యింది. త్వరలో నిర్వహించనున్న ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొననున్నది.

నగరపాలికకు మహర్దశ



మహబూబ్‌నగర్ నగరం వ్యూ

(3వ పేజీ తరువాయి)

కేటాయించనుంది. దీంతోపాటు అర్బన్ లోకల్ బాడీస్ ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ కింద రూ. 20.95 కోట్లు ఖర్చు చేయనున్నారు. మొత్తం నిధులు అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్(యూఐడీఎఫ్) కింద తీసుకున్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీకి రూ. 603 కోట్లు..

పాలమూరు నగరపాలిక మొత్తం మైదానం ప్రాంతంలా కాకుండా కొంత ఎత్తుపల్లాలుగా ఉంటుంది. ఇక్కడ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటు చేయాలంటే ఎక్కువ ఖర్చవుతుందని గతంలో వదిలేశారు. మునిసిపాలిటీ నుంచి కార్పొరేషన్ అయిన తర్వాత ఎస్టీపీలతోపాటు అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీని ఏర్పాటు చేయాలని ఒక డీపీఆర్ తయారు చేశారు. ఎంపీ డీకే అరుణతో కలిసి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర మంత్రిని కలిసి ప్రతిపాదనలు అందించారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. ఈ నేపథ్యంలో గత నెల 25వ తేదీన అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెండ్(యూఐడీఎఫ్) కింద రాష్ట్రవ్యాప్తంగా ఆరు ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయగా.. పాలమూరు నగరపాలికకు అత్యధికంగా రూ. 630 కోట్లు కేటాయించారు. యూడీజీలు మొత్తం అయిదు ప్రాజెక్టులుగా చేపట్టనుండగా, టెండర్లు ఖరారైతే ఏయే ప్రాంతాలు కవర్ అవుతాయనేది స్పష్టత వస్తుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.430.32 కోట్లు భరించనుండగా.. రాష్ట్ర ప్రభుత్వం రూ.172.68 కోట్లు ఖర్చు చేయనుంది. యూడీజీల ఏర్పాటు వల్ల డ్రెయినేజీల వాటర్ రోడ్డుపై పారడం వంటి సమస్యలను అధిగమించవచ్చు. అలాగే దోమలవ్యాప్తి, దుర్గంధం, రోడ్లపైన నాలాలు పారడం, ప్రజలు డ్రెయినేజీలను చెత్తకుండీల ఉపయోగించడం చాలావరకు తగ్గుతుంది. ఇప్పటికే ఎత్తు ప్రాంతాల్లో కూడా పైప్‌డ్ యూడీజీలను ఏర్పాటు చేస్తూ కచ్చా డ్రెయినేజీలను తగ్గించారు. వాటిని మెయిన్ యూడీజీలకు కలిపితే సమస్యలు ఉత్పన్నం కావు.

రెండేళ్లలో తెలంగాణలో పాలమూరుకే ఎక్కువ నిధులు

- పాలమూరు కార్పొరేషన్‌కు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ
- రూ.603 కోట్ల నిధులు మంజూరు.. త్వరలోనే టెండర్లు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఏడాదిన్నర కాలంగా చేస్తున్న ప్రయత్నాలు ఫలించాయని, పాలమూరు కార్పొరేషన్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.603 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అందులో రూ.430.32 కేంద్ర ప్రభుత్వ వాటా కాగా, రూ.172.68 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటా ఉందన్నారు. త్వరలోనే టెంటర్లు పిలిచి అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో పనులు చేయిస్తామని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఈ స్థాయిలో నగరానికి నిధులు ఇవ్వలేదన్నారు. తమ కృషి, పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఇది సాధ్యమైందన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే అయిన తరువాత మునిసిపాలిటీని కార్పొరేషన్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవడంతోపాటు అందుకు తగ్గట్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పెద్దఎత్తున నిధులు తెస్తున్నామన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో పాటు రూ.220 కోట్లు తాగునీటికి మంజూరయ్యాయన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఈ కాలంలోనే నగరానికి రూ. 1,000 కోట్ల నిధులు తెచ్చామన్నారు. తనకు 24 గంటలు పాలమూరు అభివృద్ధిచ సంక్షేమం తప్ప మరో ధ్యాస లేదన్నారు. తనను నమ్మి గెలిపించిన ప్రజల సంక్షేమం కోసమే అహర్నిశలు పనిచేస్తానన్నారు. తనతోపాటు తన వెంట ఉన్న నాయకులంతా పాలమూరు అభివృద్ధితోపాటు ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటున్నారన్నారు. రెండేళ్ల కాలంలో తెలంగాణలోనే పాలమూరుకు అధిక నిధులు తెచ్చానని, దీనిపై ఎలాంటి చర్చకైనా తాను సిద్ధమన్నారు. చిన్న చిన్న విషయాలను రాద్ధాంతం చేయవద్దని, తనకు పనిచేసుకునేందుకు మరింత స్వేచ్ఛ ఇస్తే ఇంకా పెద్దఎత్తున నిధులు తెచ్చేలా పనిచేస్తానని పేర్కొన్నారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, నాయకులు మారెపల్లి సురేందర్‌రెడ్డి, సిరాజ్‌ఖాద్రి, ఎన్‌పీ వెంకటేశ్, గోనెల శ్రీనివాస్, సీజే బెనహర్, మహేందర్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

కోతకు సిద్ధంగా వరి



గట్టు మండలంలో కోతకు సిద్ధంగా ఉన్న వరి

- కొన్ని చోట్ల కోతలు ప్రారంభించిన రైతులు
- కొనుగోలు కేంద్రాల కోసం రైతుల ఎదురుచూపులు



అయిజ వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం రాశులు

అయిజ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లాలో రైతులు సాగు చేసిన వరి పైర్లు కోతకు సిద్ధమయ్యాయి. ముందస్తుగా వరి సాగు చేసిన కొన్ని ప్రాంతాల్లో కోతలు కూడా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని బోర్లు, బావులు, చెరువులు, కుంటలు, రిజర్వాయర్లతో పాటు, ఆర్డీఎస్ కింద మొత్తంగా 38,743 హెక్టార్లలో వరి సాగయ్యింది.

మొత్తం 2,59,776 మెట్రిక్ టన్నుల సన్న రకం, 3,120 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం దిగుబడి రావచ్చనే వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు.

భయపెడుతున్న భారీ వర్షాలు

వరి పంట కోతకు సిద్ధమై చేతికందే దశలో కురుస్తున్న భారీ వర్షాలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. పంట కోస్తే ధాన్యం తడుస్తుందన్న భయం ఓ వైపు, కోయకపోతే చేతి కొచ్చిన పంట నేలకొరికి దెబ్బతింటుందన్న ఆందోళనతో వారికి కంటిమీద కునుకు కరువయ్యింది. కోతలు ప్రారంభించిన రైతులు ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు నానా అగచాట్లు పడుతున్నారు. ఆరబెట్టడం కష్టతరంగా మారిందని చెప్తున్నారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి వీలైనంత త్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతున్నారు.

ధాన్యాన్ని కాపాడుకుంటున్నాం



బింగిదొడ్డి చెరువు కింద 5 ఎకరాల్లో వరి సాగు చేశాను. పంట కోసి కల్లంలో ధాన్యం రాశులు పోసుకున్నాం. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో ధాన్యంపై కవర్లు కప్పి ఉంచాం. అయినా రాశుల కిందకు వర్షపు నీరు వచ్చి ధాన్యం తడిసింది. వీలైనంత త్వరగా అధికారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

- బోయ రాఘవేంద్ర, రైతు

వారంలోపు కొనుగోళ్లు ప్రారంభం

వారం లోపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయి. సంబంధిత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటికే పనులు పూర్తి చేశాం. నిర్వాహకులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం.

- స్వామికుమార్, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి

ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

- 72 గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు
- నిందితుల అరెస్టు, రిమాండ్‌కు తరలింపు
- వెల్లడించిన ఎస్పీ రావుల గిరిధర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ,నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రియుడితో కలిసి భార్య తన భర్తను చంపేసింది. ఈ సంఘటన వనపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కేసు వివరాలను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న కురుమూర్తి భార్య నాగమణితో కలిసి గణేష్‌నగర్ కాలనీలో నివసిస్తున్నారు. నాగమణికి కొంత కాలంగా పట్టణ సమీపంలోని మెట్టుపల్లికి చెందిన నందిమల్ల శ్రీకాంత్ అనే యువకుడితో వివాహేతర సంబంధం ఉంది. ఆమె గత నెల అక్టోబర్ 25న ప్రియుడు శ్రీకాంత్ సహాయంతో భర్తకు అతిగా మద్యం తాగించింది. ఆ తర్వాత మద్యం మత్తులో ఉన్న కురుమూర్తి మెడకు తాడు బిగించి చంపేశారు. అనంతరం శ్రీకాంత్‌కు సన్నిహితుడైన ఓ వ్యక్తి వద్ద కారును అద్దెకు తీసుకున్నారు. మృతదేహాన్ని కారులో తీసుకెళ్లి శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో పడేసి తిరిగి వచ్చారు. మూడు, నాలుగు రోజుల పాటు కురుమూర్తి కనిపించకపోవడంతో అతడి సోదరి చెన్నమ్మ వదిన నాగమణిని నిలదీసింది. ఆమె పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వనపర్తి సీఐ కృష్ణ దర్యాప్తు చేపట్టారు. నాగమణి, శ్రీకాంత్‌లను అదుపులోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టగా, వాస్తవాలు బయటికి వచ్చాయి. సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేపట్టాగా నాగమణి తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించిందని వెల్లడైంది. దీంతో పోలీసులు వారిద్దరినీ అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టి, న్యాయాధికారి ఆదేశం మేరకు రిమాండ్‌కు తరలించారు. కేసును చాకచక్యంగా ఛేదించిన సీఐ కృష్ణయ్య, పట్టణ ఎస్ఐలు హరిప్రసాద్, శశిధర్, చిన్నంబావి ఎస్ఐ జగన్, ఎస్పీ కార్యాలయం ఎస్ఐ రాము, పోలీస్ కానిస్టేబుళ్లు నవీన్ గౌడ్, అభిషేక్‌లను ఎస్పీ అభినందించి, నగదు బహుమతిని అందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఉమా మహేశ్వరావు, డీఎస్పీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పీయూ అధ్యాపకుడికి యుటిలిటీ పేటెంట్



డాక్టర్ శ్రీనివాస్‌ను అభినందిస్తున్న వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్‌బాబు

పాలమూరు యూనివర్సిటీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : పాలమూరు యూనివర్సిటీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ శ్రీనివాస్ 'కస్టమైజ్డ్ మల్టీమొడాలిటీ ట్రైనింగ్ సిస్టం ఫర్ యంగ్ వాలీబాల్ యుటిలిటీ'పై పేటెంట్ హక్కులను పొందారు. ఈ సందర్భంగా మంగళవారం పీయూ పరిపాలనా భవనంలోని వీసీ చాంబర్‌లో వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేశ్‌బాబు అభినందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ అధ్యాపకులు పరిశోధనల్లో చురుకుగా పాల్గొనాలని, నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని సూచించారు. వారికి విశ్వవిద్యాలయం ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాళ్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మర్లపాడు తండాలో బియ్యం పంపిణీ



మర్లపాడు వరద బాధితులకు నిత్యావసర సరుకులు, దుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం

అచ్చంపేట రూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : అచ్చంపేట మండలం మర్లపాడు వరద బాధితులైన 200 కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. మంగళవారం ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల చొప్పున ప్రభుత్వం తరఫున పంపిణీ చేయగా సీబీఎం ట్రస్టు తరఫున వరద బాధితులకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సైదులు, సీఐ నాగరాజు, సిద్దాపూర్ ఎస్ఐ పవన్‌కుమార్, ఉప్పునుంతల ఎస్ఐ వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మూడు తులాల బంగారం చోరీ

కల్వకుర్తి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఇంట్లో నిద్రపోతున్న మహిళ మెడలో నుంచి 3 తులాల బంగారు గొలుసును ఓ దొంగ ఎత్తుకెళ్లాడు. నాగర్‌క ర్నూల్ జిల్లా, కల్వకుర్తి పట్టణంలో ఈ సంఘటన జరిగింది. సంఘటనపై ఎస్ ఐ జి.మాధవరెడ్డి కథనం ప్రకారం.. కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్‌లో ల క్ష్మణ్‌గౌడ్ అనే వ్యక్తి మంగళవారం రాత్రి నూతన గృహ ప్రవేశం చేశారు. అదే రోజు రాత్రి ఇంట్లో కుటుంబ సభ్యులందరూ నిద్ర పోయారు. రాత్రి 3 గంటల సమయంలో ఓ దొంగ ఇంట్లోకి ప్రవేశించి లక్ష్మణ్‌గౌడ్ తల్లి మెడలోని 3 తులా ల బంగారు నల్లపూసల గొలుసును ఎత్తుకెళ్లాడు. సంఘటనపై అతడి కొడుకు లక్ష్మణ్‌గౌడ్ సమాచారం ఇవ్వడంతో సీఐ బి.నాగార్జున క్లూస్‌టీంతో సంఘటన స్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ డిమాండ్
- మంత్రి క్యాంపు కార్యాలయం ముందు ధర్నా

కొల్లాపూర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళనబాట పట్టారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ పట్టణంలోని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్, వనపర్తి జిల్లా కార్యదర్శి ఆది మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు గత ఆరేళ్లుగా ప్రభుత్వం చెల్లించడం లేదని విమర్శించారు. మొత్తం రూ. 10,500 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. దసరాకు ముందు చేసిన సమ్మె సందర్భంగా ముందుగా రూ. 300 కోట్లు, దీపావళి నాటికి రూ. 900 కోట్లు, మొత్తం 1200 కోట్లు చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ అందులో రూ. 300 కోట్లు మాత్రమే చెల్లించారని ఆరోపించారు. దీంతో ఫీజులు చెల్లించాలంటూ ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయన్నారు. అలాగే యాజమాన్యాలు సమ్మెలోకి వెళ్లాయని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మంత్రి కార్యాలయ సిబ్బంది రామోహన్‌కు వినతిపత్రం ఇచ్చారు. ధర్నాలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి శివవర్మ, ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, వీరన్న నాయక్, కార్తీక్ , శివ ప్రసాద్, హేమంత్, అర్జున్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు కార్తీక పౌర్ణమి


- గౌరీ నోములు ఆచరించనున్న మహిళలు
- ఆలయాల్లో దీపారాధన, ప్రత్యేక పూజలు

మహబూబ్‌నగర్ న్యూటౌన్/ నారాయణపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించుకునేందుకు భక్తులు ఏర్పాట్లు పూర్తి చేసుకోనున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో మహిళలు దీపారాధన చేయనున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆలయ కమిటీలు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అమావాస్య నోములు లేని మహిళలు, కార్తీక పౌర్ణమి సందర్భంగా కేదారేశ్వర, గౌరీ నోములు నోచుకోనున్నారు. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నోములు, వ్రతాలు చేసుకోనున్నారు.



నారాయణపేట పాతబస్టాండ్ చౌరస్తాలో ప్రమిదలు కొంటున్న మహిళలు

ఈ సందర్భంగా బాణాసంచా పేల్చడం ఆనవాయితీగా వస్తోంది. శైవాలయాల్లో అర్చకులు లఘున్యాసపూర్వక, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు చేయనున్నారు. కార్తీక పౌర్ణమి నాడు ఆలయాల్లో ఉసిరికాయ దీపాలు వెలిగిస్తే సకల దోషాలు తొలుగుతాయని అర్చకుడు గొండ్యాల రాఘవేంద్ర శర్మ తెలిపారు.



వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో భక్తులు వెలిగించిన కార్తీక దీపాలు

శక్తిపీఠంలో శివపార్వతుల కల్యాణం

నారాయణపేటలోని శక్తీ పీఠం అధ్వర్యంలో బుధవారం సాయంత్రం 7 గంటలకు కార్తిక దీపోత్సవంతో పాటు శివపార్వతుల కల్యాణ వేడుకలు నిర్వహించనున్నట్లు స్వామి శాంతానంద తెలిపారు. శక్తిపీఠంలో విద్వాన్ విభావసు పురోహిత్, బాలాజీ మందిర్‌లో విద్యాధర్ దీక్షిత్, రాఘవేంద్ర స్వామి ఆలయంలో రఘుప్రేమ్ జ్యోషి కార్తీక మహాత్యం పురాణ ప్రవచనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని కృష్ణదత్ మందిర్, రాఘవేంద్ర స్వామి ఆలయం, బాలాజీ మందిర్, అవధూత మఠం, భవానీ దేవాలయాల్లో కార్తీక పూజలతో పాటు సామూహిక సత్యనారాయణ వ్రతాలు, దీపారాధనోత్సవం నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మహిళలు తమ ఇళ్లలో గౌరీ నోములు జరుపుకుంటారు.

పోలీసుపై దురుసు ప్రవర్తన

ఎర్రవల్లి(గద్వాల), నవంబర్ 4 (ఆంధ్రజ్యోతి) : పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌లో డీజిల్ పోసుకునేందుకు వచ్చిన ఓ నాయకుడు పోలీస్ కానిస్టేబుల్‌పై దురుసుగా ప్రవర్తించి, దుర్భాషలాడటంతో కేసు నమోదు చేసినట్లు ఇటిక్యాల ఎస్ఐ రవి తెలిపారు. వనపర్తి జిల్లా, చిన్నంబావి మండలంలోని కొప్పునూరుకు చెందిన లోకేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి సోమవారం రాత్రి కారులో పెట్రోల్ బంక్ వద్దకు వచ్చాడు. డీజిల్ పోయించు కుంటుండగా కానిస్టేబుల్ ప్రదీప్, లోకేశ్వర్‌రెడ్డిల మధ్య మాటామాటా పెరిగింది. దీంతో రెచ్చిపోయిన సదరు నాయకుడు మా వెనుక పెద్ద నాయకుడు ఉన్నాడంటూ బెదిరింపులకు దిగడంతో పాటు దురుసుగా ప్రవర్తించాడు.

ఈ విషయంపై కానిస్టేబుల్ ప్రదీప్ చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

క్రైం కార్నర్

పాము కాటుకు యువకుడి బలి


గంధం రవి (ఫైల్)

పెబ్బేరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : పాము కాటుతో ఓ యువకుడు మృతి చెందాడు. వనపర్తి జిల్లా, పెబ్బేరు మునిసిపాలిటీలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన గంధం పకీరయ్య, గోవిందమ్మ దంపతులకు కృష్ణుడు, రాజు, రవి (19) ముగ్గురు కుమారులున్నారు. కొన్నేళ్ల క్రితం గోవిందమ్మ చనిపోవడంతో రవి వ్యవసాయంలో తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూనే ఇంటర్ ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం రాత్రి 9 గంటల సమయంలో పొలంలో పంటకు నీళ్లు పెడుతుండగా, పాము కాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని వనపర్తి జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సూచనమేరకు అక్కడి నుంచి మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి


ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కాడెద్దు

భూత్పూర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంటు తీగలు తగిలి ఓ కాడెద్దు విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా, భూత్పూర్ మండలంలోని వెల్కిచర్ల గ్రామ సమీపంలో జరిగింది. గ్రామానికి చెందిన బసిరెడ్డి జక్కిరెడ్డి తన కాడెద్దులను మంగళవారం గ్రామ శివారులోని పొలం వద్ద మేతకు తీసుకెళ్లాడు. వాటిలో ఓ ఎద్దు సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేస్తుండగా, అక్కడే ఉన్న తీగకు తగిలి విద్యుదాఘాతానికి గురై చనిపోయింది. గమనించిన రైతు జక్కిరెడ్డి విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

ఉప్పునుంతలలో 2 గొర్రెలు

ఉప్పునుంతల (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, ఉప్పునుంత ల మండల కేంద్రంలో విద్యుదా ఘాతంతో 2 గొర్రెలు చనిపోయాయి. గ్రామానికి చెందిన డొంక పెద్దయ్య తన గొర్రెలను తహసీల్దా ర్ కార్యాలయ సముదాయంలోని పాలశీతలీకరణ కేంద్రం వద్ద మే పుతుండగా 2 గొర్రెలు ట్రాన్స్‌పా ర్మర్ వద్దనున్న ఎర్తు వైరుకు తగి లి విద్యుదాఘాతానికి గురై చని పోయాయి.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన బస్సు

మదనాపురం నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సు విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నది. ఈ సంఘటన వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని నర్సింగాపురం గ్రామంలో జరిగింది. వనపర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మంగళవారం ఉదయం కొన్నూరులో విద్యార్థులు, ప్రయాణికులను ఎక్కించుకొని నర్సింగాపురానికి వచ్చింది. గ్రామంలోని మూల మలుపు వద్ద మరో వాహనం ఎదురు రావడంతో డ్రైవర్ బస్సును కొంచెం ముందుకు వెనక్కి నడుపుతుండగా విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నది. దీంతో స్తంభం విరిగిపోయి తీగల మీద నిలబడింది. ఒక వేళ స్తంభం బస్సు మీద పడి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ఉన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో..

12 మందికి గాయాలు


హాజీపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు

అలంపూరు చౌరస్తా, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లా పరిధిలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో తొమ్మిది మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా, ఉండవల్లి మండలంలో ఆటో, బైక్ ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మరో ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారు. కర్నూలుకు చెందిన మహ్మద్, శేఖర్, సలీం, మౌలాలి, మాజీద్‌మియాలు మానవపాడు మండలంలోని చిన్నపోతులపాడు గ్రామంలో ఓ ఇంటి నిర్మాణ పనులకు వచ్చారు. పని ముగించుకొని సాయంత్రం ఆటోలో కర్నూలుకు తిరుగు ప్రయాణమయ్యారు. అంతర్రాష్ట్ర రహదారిపై వెళ్తున్న వీరి ఆటోను, అలంపూరు నుంచి శాంతినగర్ వైపు వస్తున్న ఓ ద్విచక్రవాహనం ఢీకొన్నది. దీంతో బైక్‌పై ఉన్న వడ్డేపల్లి మండలంలోని, రామాపురం గ్రామానికి చెందిన తిమ్మప్ప, బొంకూరుకు చెందిన జమ్మన్నలకు తీవ్రగాయలయ్యాయి. ఆటోలో ఉన్న అయిదుగురు స్వల్పంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న కానిస్టేబుల్ రవికుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇదే మండలంలో జాతీయ రహదారిపై ఓ కంటైనర్ బోల్తాపడటంతో శివకుమార్ సింగ్, దేవేందర్‌సింగ్ అనే వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో కర్నూలు ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

బైక్ ఢీకొని మునిసిపల్ కార్మికుడు..

పాలమూరు (ఆంధ్రజ్యోతి) : ద్విచక్రవాహనం ఢీకొని మునిసిపల్ కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. పెద్ద వెంకటయ్య అనే వ్యక్తి మహబూబ్‌నగర్ మునిసిపాలిటీలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. అతడు మంగళవారం ఉదయం 6 గంటలకు భూత్పూర్‌లో విధులు నిర్వర్తిస్తుండగా, వెల్కిచర్లకు చెందిన యువకుడు ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి ఢీకొన్నాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని 108 అంబులెన్స్‌లో ఎస్‌వీఎస్ ఆసుపత్రికి తరలించినట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి.కురుమూర్తి తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సీఐటీయూ నాయకులు కిల్లెగోపాల్, ఖమర్‌అలీ, ప్రభాకర్, జవాను శ్రావణ్, కార్మికులు సురేశ్, అరవిందు కోరారు.

కారు, లారీ ఢీ కొని ఇద్దరు..

అచ్చంపేట రూరల్ (ఆంధ్రజ్యోతి) : కారు, లారీ ఢీకొని ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలంలోని హాజీపూర్ సమీపంలో మంగళవారం ఈ సంఘటన జరిగింది. ఉదయం 11 గంటలకు మైనింగ్ లోడుతో వస్తున్న లారీ శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఎదురుగా వస్తున్న కారును ఢీకొనడంతో అది నుజ్జునుజ్జ య్యింది. దీంతో కారులో ఉన్న ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. వారు అచ్చంపేటలోని చైతన్య కాలేజీ ప్రిన్సిపాల్ కుటుంబానికి సంబంధించిన వారని తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. క్షతగాత్రులను హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ పరిస్థితి పర్వాలేదని, మహిళలకు తీవ్ర గాయాలయ్యాయని, సంఘటనపై కేసు నమోదు చేశామని అచ్చంపేట ఎస్‌ఐ కే.సద్దాంహుస్సేన్ తెలిపారు.

25 మేకల అపహరణ

కల్వకుర్తి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మందలో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు 25 మేకలను అపహరించారు. ఈ సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి మండలంలోని ఎల్లికల్ గ్రామంలో జరిగింది. సంఘటనపై ఎస్‌ఐ జి. మాధవరెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వసంత సత్యనారాయణ సోమవారం రాత్రి ఇంటి ఆవరణలోని దొడ్డిలో మేకల మందను ఉంచాడు. మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు లేచి చూసే సరికి 25 మేకలు కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బకాయిలకు మోక్షమెప్పుడు?

- పెండింగ్‌లో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ఫీజులు
- రెండేళ్లుగా మంజూరు కాని నిధులు
- ఆందోళనలో పాఠశాలల యాజమాన్యాలు


విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డీఈవో, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి

వనపర్తి రాజీవ్ చౌరస్తా, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో 2016లో ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకాన్ని ప్రవేశ పెట్టింది. దీని ద్వారా ఆయా జిల్లాల పరిధిలోని ప్రైవేటు పాఠశాలల్లో లక్కీ డిప్ ద్వారా ఎంపికైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పిస్తారు. వారికి సంబంధించిన ఫీజులను ప్రభుత్వం చెల్లిస్తుంది. ఆ ఫీజులు రెండేళ్లుగా మంజూరు కావడం లేదు. పెండింగ్ నిధుల కోసం పాఠశాలల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తుండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

8 బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు

వనపర్తి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఎనిమిది బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు కొనసాగుతున్నాయి. ప్రతీ ఏడాది నోటిఫికేషన్ జారీ చేసి, 1వ, 5వ తరగతులకు లక్కీ డిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తున్నారు. ప్రస్తుతం ఎస్సీ విద్యార్థులు 532 మంది, ఎస్టీ విద్యార్థులు 84 మంది ఆ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1 నుంచి 4వ తరగతి విద్యార్థులకు రూ.20 వేల చొప్పున, 5 నుంచి 10వ విద్యార్థులకు రూ.46 వేల చొప్పున ఫీజుగా చెల్లిస్తుంది. విద్యార్థులకు హాస్టల్ వసతి, యూనిఫామ్, పుస్తకాలను ప్రభుత్వమే సమకూర్చుతోంది.

వీటన్నింటికి అవసరమైన నిధులను ప్రభుత్వం ఆయా పాఠశాలలకు నేరుగా బదిలీ చేస్తుంది.

ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

ప్రభుత్వం రెండేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాం ఇవ్వడం లేదు. పుస్తకాలు, నోటు బుక్కులు తామే సమకూర్చుకోవాలని యజమానులు చెప్తున్నారు. అంతేకాకుండా ఈ పథకం కింద తాజాగా ఎంపికైన విద్యార్థులను చేర్చుకోవడానికి నిరాకరిస్తున్నట్లు సమాచారం.

ఈ విషయంపై విద్యార్థి సంఘాల నాయకులు కలెక్టరేట్ల ముందు ఆందోళన చేపట్టాయి. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న కలెక్టర్ కూడా, ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెండేళ్లుగా నిధులు రాకపోవడంతో సిబ్బందికి జీతాలు, విద్యార్థులకు పుస్తకాలు, హాస్టల్ వసతి కోసం అప్పులు తెచ్చి పడుతున్నామని పాఠశాలల యాజమాన్యాలు చెప్తున్నాయి.

యాజమాన్యాలతో మాట్లాడాం



ప్రభుత్వం ఇప్పటికే 25 శాతం ఫీజు బకాయిలను అందజేసింది. విద్యార్థులపై ఒత్తిడి చేయకూడదని అన్ని విద్యా సంస్థల యాజమాన్యాలకు సూచించాం. విద్యార్థులు, తల్లిదండ్రులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

- మల్లికార్జున్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి, వనపర్తి

మెడికల్ షాపుల్లో

ఆకస్మిక తనిఖీలు

11 దుకాణాలకు షోకాజ్ నోటీసులు


మెడికల్ షాపును తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్

కల్వకుర్తి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి డివిజన్ పరిధిలోని పలు మెడికల్ షాపులపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. డిప్యూటీ డైరెక్టర్ అంజుమ్ అబీదా ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జోన్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.దినేష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు. కల్వకుర్తి డివిజన్‌లోని ఊర్కొండ, చారకొండ, వంగూరు, వెల్దండలలోని మెడికల్ షాపుల్లో ఐదుగురు డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ల బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. నిబంధనలను ఉల్లంఘించిన 11 దుకాణాలను అధికారులు గుర్తించి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ లైసెన్సు నిబంధనలు, ఔషధాల నిల్వ, విక్రయాలల్లో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో నాగర్‌కర్నూల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.విశ్వంత్‌రెడ్డి, సహా రఫీ, అన్వేష్, శ్వేత బిందు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలి

- ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి
- ఉత్సాహంగా ఉమ్మడి జిల్లా కరాటే జట్ల ఎంపిక


కరాటే ఎంపికలను ప్రారంభిస్తున్న ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి శారదాబాయి అన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా అండర్-14, 17 కరాటే బాల, బాలికల జట్లను ఎంపిక చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శారదాబాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక చేశామని తెలిపారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి టోర్నీలో ప్రతిభను చాటి, పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీడీ వేణుగోపాల్, పరశురామ్, ముస్తఫా, సీనియర్ కరాటే మాస్టర్లు కృష్ణయ్య, తాజుద్దీన్, ఇలియాజ్, జహంగీర్‌పాషా ఖాద్రీ, రవికుమార్, రవినాయక్, శంకర్‌నాయక్, అశ్వాక్ పాల్గొన్నారు.


రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన ఆత్మకూరు విద్యార్థి అరవింద్

ఆత్మకూరు విద్యార్థి ఎంపిక

ఆత్మకూరు (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ కరాటే పోటీలకు ఆత్మకూరుకు చెందిన విద్యార్థి అరవింద్ ఎంపికైనట్లు మాస్టర్ నరేందర్ తెలిపారు. అతడిని గ్రాండ్ మాస్టర్ కనకం యాదవ్, కృష్ణయ్య, తాజుద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా అభినందించారు.

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వర్షం

- మరికల్ మండలంలో 56.0 మి.మీ. నమోదు
- నాగర్‌కర్నూలులో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు


నాగర్‌కర్నూల్‌లో టెలిఫోన్ ఎక్స్ఛేంజి వద్ద నీట మునిగిన కూరగాయల దుకాణం

నాగర్‌కర్నూల్ టౌన్/నారాయణపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలుచోట్ల మంగళవారం వర్షం కురిసింది. నారాయణపేట జిల్లాలో భారీ వర్షపాతం నమోదవగా, మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా వర్షం కురిసింది. నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు గంటల పాటు వాన దంచికొట్టింది. దీంతో పట్టణంలోని పలు కాలనీల్లో రోడ్లన్నీ జలమయమై వాగులను తలపించాయి. కొన్ని వీధుల్లో రోడ్లపై పొంగిపొర్లిన వర్షపు నీరు ఇళ్లలోకి చేరింది. పట్టణంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, అంబేద్కర్ చౌరస్తా, ఉయ్యాలవాడ ప్రాంతాల్లో ప్రధాన రహదారిని వరద నీరు ముంచెత్తింది. దీంతో రాకపోకలకు దాదాపు గంట పాటు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు వాహనాలను ఇతర ప్రాంతాల మీదుగా మళ్లించారు. నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో 56.0 మి.మీ. వర్షపాతం నమోదైంది. ధన్వాడ మండలంలో 40.8, దామరగిద్దలో 38.0, నారాయణపేటలో 37.8, మక్తల్‌లో 30.5, ఊట్కూర్‌లో 25.8, నర్వలో 19.0, మాగనూర్ మండలంలో 14.8, కొత్తపల్లి మండలంలో 12.3 మి.మీ. వర్షపాతం నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలంలో 44.3 మిల్లీమీటర్ల వర్షం కురువగా తాడూరులో 39.5 మిల్లీ మీటర్లు, తిమ్మాజిపేటలో 38.3, ఊర్కొండలో 33.3, నాగర్‌కర్నూల్‌లో 32.9, వెల్దండలో 25.9, ఉప్పునుంతలలో 14.8, కల్వకుర్తిలో 13.3, పెద్దకొత్తపల్లిలో 10.0, మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

సైక్లింగ్ పోటీల్లో మక్తల్ విద్యార్థుల సత్తా



రాష్ట్ర సైక్లింగ్ క్రీడల్లో పాల్గొన్న ఉమ్మడి జిల్లా క్రీడాకారులు

మక్తల్, నవంబర్ 4 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో ఈనెల 1 నుంచి 2వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి రోడ్ స్పీడ్ సైక్లింగ్ పోటీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 72 మంది బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు సైక్లింగ్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలం తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంగళవారం సర్టిఫికెట్లు, పతకాలను అందించారు. జాతీయ స్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు పేరు ప్రతిష్ఠలు తేవాలని ఆకాంక్షించారు. పీడీలు, పీఈటీలు రేణుక, రమేశ్‌కుమార్, స్వప్న, త్రివేణి, దివ్యభారతి, వెన్నెల, అనూష, గాయత్రి, రాధమ్మ పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ఇద్దరి రిమాండ్



కిష్టప్ప, గోపాల్‌ను రిమాండ్‌కు తరలిస్తున్న దామరగిద్ద పోలీసులు

దామరగిద్ద, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : హత్యాయత్నం కేసులో ఇద్దరిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా, దామరగిద్ద మండలంలోని పిడెంపల్లికి చెందిన బండగుండ హుసేనప్పపై అదే గ్రామానికి చెందిన భీమకోళ్ల కిష్టప్ప, అతని తమ్ముడు గోపాల్ ఈ నెల 3న హత్యాయత్నం చేశారు. వివాహేతర సంబంధం నేపథ్యంలో దాడికి పాల్పడినట్లు సమాచారం. సంఘటనపై హుసేనప్ప భార్య పద్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులు కిష్టప్ప, గోపాల్‌లను అరెస్టు చేసి, మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎకరాకు 25 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు

- మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారావు

కొల్లాపూర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఎకరానికి 25 క్వింటాళ్ల చొప్పున మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందినట్లు మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం నుంచి కొనుగోళ్లు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. గతంలో ఎకరానికి 18.5 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఆదేశాలు ఉండేవని తెలిపారు. రైతుల విజ్ఞప్తి మేరకు ఈ సారి ఎకరానికి 25 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. ఎకరానికి 25 క్వింటాళ్ల నుంచి 30 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని సోమవారం కొల్లాపూర్ మార్కెట్ యార్డు వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో 25 క్వింటాళ్ల కొనుగోలుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైస్ మిల్లుల్లో తనిఖీలు

- కేసు నమోదు చేసిన సివిల్ సప్లై అధికారులు



పావని ట్రేడర్స్ రైసు మిల్లు

పెబ్బేరు రూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి సమీపంలోని రెండు రైస్‌మిల్లుల్లో మంగళవారం సివిల్ సప్లై అధికారులు తనిఖీలు నిర్వహించారు. గ్రామ సమీపంలోని పావని ట్రేడర్స్ రైస్ మిల్లుకు యాసంగి సీజన్‌లో సివిల్ సప్లై అధికారులు 2555.920 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేటాయించారు. ధాన్యాన్ని మిల్లింగ్ చేసి నిబంధనల ప్రకారం 1712.466 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉండింది. కానీ ఇప్పటివరకు 899 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే అప్పగించారు. ఈ నేపథ్యంలో సివిల్‌సప్లై అధికారులు మూడు రోజుల క్రితం మిల్లుపై దాడులు నిర్వహించి, చేతులు దులుపుకున్నారు. ఈ విషయంపై పలు సామాజిక మాధ్యమాల్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో అధికారులు సోమవారం పావని ట్రేడర్స్‌తో పాటు, అదే యజమానికి చెందిన బాలాజీ రైస్‌మిల్లులో తనిఖీలు చేశారు. బాలాజీ రైసుమిల్లు నుంచి ప్రభుత్వానికి 4,640 క్వింటాళ్ల కస్టమ్ మిల్లింగ్ రైస్ రావాల్సి ఉండగా, అందులో కొంతమాత్రమే అప్పగించడంతో యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

వ్యక్తిగత పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం

● వైద్యాధికారి రాఘవేందర్‌రెడ్డి



మరికల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.

కురుస్తున్న అకాల వర్షాలతో వచ్చే వైరల్ ఫీవర్‌ను ఎలా ఎదుర్కోవాలి?

దోమలు రాకుండా ప్రతీ ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలి. కాచి వడపోసిన నీటిని తాగటం, దోమ తెరలు వాడటం వంటి చర్యలు తీసుకోవాలి.

ప్రతీరోజు ఎంతమంది ఔట్ పేషెంట్లు వస్తున్నారు?

ఆసుపత్రికి దాదాపు వంద మంది దాకా ఔట్ పేషెంట్లు వస్తున్నారు.

పాము, కుక్క కాటుకు మందులు ఉన్నాయా?

కుక్క, పాము కాటుకు వ్యాక్సినేషన్ అందుబాటులో ఉన్నాయి. ఎవరికైనా ప్రమాదం జరిగితే ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందాలి.

కుష్టు వ్యాధిగ్రస్తులకు చికిత్స అందిస్తున్నారా?

వ్యాధి తీవ్రతను బట్టి 12 నెలల నుంచి 18 నెలల వరకు చికిత్స అందిస్తున్నాం.

ఎలాంటి సమస్యలతో ప్రజలు ఎక్కువగా ఆసుపత్రికి వస్తుంటారు?

ప్రస్తుతం గ్యాస్, షుగర్, బీపీ, మోకాళ్ల నొప్పుల సమస్యపై అధికంగా వస్తున్నారు.

పేట యార్డులో ధాన్యం క్రయ విక్రయాలు

నారాయణపేట, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు మంగళవారం ధాన్యం విక్రయానికి వచ్చింది. ధాన్యం ధరలు ఈ విధంగా ఉన్నాయి.

ధాన్యం	క్వింటాల్	గరిష్ట	కనిష్ట (రూపాయలలో)
వడ్లు హంస	47.40	2,669	2,180
వడ్లు సోన	138.00	2,264	2,084

న్యూస్ బాక్స్

ప్రభుత్వ భూమి పరిశీలన

కోస్గి రూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కోస్గి మండల పరిధిలోని తోగాపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ప్రభుత్వ భూమి ఎంత ఉందని ఆరా తీశారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. అనంతరం మండల కార్యాలయంలోని ఎమ్మార్వో చాంబర్, రికార్డుల గది, మీటింగ్ హాల్‌లో ఉన్న వసతుల గురించి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్ఐ సుభాష్‌రెడ్డి, సర్వేయర్ అరుణ ఉన్నారు.

రేషన్ దుకాణంలో పర్యావరణ బ్యాగుల పంపిణీ



కోటకొండలో సన్నబియ్యంతో పాటు బ్యాగ్ అందిస్తున్న మాజీ సర్పంచ్ జయలక్ష్మి, అఖిలపక్ష నాయకులు

నారాయణపేట రూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటకొండ గ్రామంలోని రేషన్ దుకాణంలో మంగళవారం ప్రజా ప్రభుత్వం పేరిట సన్న బియ్యంతో పాటు, పర్యావరణ బ్యాగ్‌ను లబ్ధిదారులకు అందించారు. మాజీ సర్పంచ్ జయలక్ష్మి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కెంచి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాజు, ప్రభంజన్ రావు, సీపీఎం నాయకుడు దస్తప్ప ఉన్నారు.

వంట గది నిర్మించాలి

దామరగిద్ద, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జీపీ పాఠశాలలో వంట గది నిర్మాణం పూర్తి చేయాలని మంగళవారం ఎంపీడీవో సాయిలక్ష్మికి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు మోహన్, సీఐటీయూ మండల కార్యదర్శి జోషి మాట్లాడుతూ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వంట గది నిర్మాణం పనులు ఆగిపోయాయని, దీంతో కార్మికులు ఎండలో, వర్షంలో వంట చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నాయకులు మహేష్‌కుమార్‌యాదవ్, అరవింద్ ఉన్నారు.

అధికారులకు కొనసాగిన శిక్షణ

నారాయణపేట టౌన్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): గ్రామసభ నిర్వహణ, సమాచార హక్కు సామర్థ్య నిర్మాణం పెంపుపై జిల్లాలోని వివిధ శాఖల గ్రామ స్థాయి అధికారులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ పి.కృష్ణ పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. డీపీవో పి.సుధాకర్, డాక్టర్ హన్మంతురావు, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ ఈఏ.వెంకటేశ్వర్‌రావు, డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

వాగు ప్రవాహం.. రాకపోకలకు అంతరాయం

» భూనీడు-కొత్తపల్లి మధ్య కొట్టుకుపోయిన తాత్కాలిక వంతెన » ఇబ్బంది పడుతున్న వాహనదారులు, ప్రజలు



కొత్తపల్లి-భూనీడు మధ్య వాగులో ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు

కొత్తపల్లి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని భూనీడు-కొత్తపల్లి మధ్య నిర్మించిన తాత్కాలిక వంతెన సోమవారం కురిసిన వర్షానికి కొట్టుకుపోయింది. దీంతో వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగు ప్రవాహానికి మండలంలోని భూనీడు, దుప్పట్టిగట్టు, గోర్లొనిబాయి, అల్లీపూర్, కిషన్‌నగర్ గ్రామాల ప్రజలతో పాటు, వాహనదారులు మండల కేంద్రంతో పాటు, మహబూబ్‌నగర్, కోస్గి తదితర పట్టణాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయా పట్టణాలకు వెళ్లాలంటే తిమ్మారెడ్డిపల్లి, ఎక్కమేడు మీదుగా దాదాపు 20 కిలోమీటర్ల దూరం నుంచి ప్రయాణించాల్సి వస్తోంది. వాగులో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో కొందరు వాగు దాటే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు స్పందించి భూనీడు-కొత్తపల్లి మధ్య ఉన్న వాగులో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

» కాడా అధికారి వెంకట్‌రెడ్డి

» చెరువుల్లో చేప పిల్లలు విడుదల



దండంచెరువులో చేప పిల్లలు వదులుతున్న అధికారులు, నాయకులు

కోస్గి/మద్దూర్/గుండుమాల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చేపపిల్లలను పంపిణీ చేస్తోందని కాడా అధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోస్గి మండలం సర్జఖాన్‌పేటలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి ఆయన దండంచెరువులో చేప పిల్లలను వదిలారు. అనంతరం వారు దండం చెరువు అలుగును పరిశీలించారు. 35 సంవత్సరాలుగా అలుగు ఎప్పుడు పారుతుందా అని ఎదురుచూసే ప్రజలకు ప్రస్తుతం ఒక్క వర్షం కురిస్తే చెరువు అలుగు పారేందుకు నిండుకుండలా ఉండటం హర్షణీయమన్నారు. అంతకు ముందు కోస్గి బస్టాండ్‌లో నూతనంగా కోస్గి డిపోకు మంజూరైన మూడు బస్సులను వార్ల విజయ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, ఇరిగేషన్ డీఈ ఆనంద్‌కిశోర్, ఆర్టీసీ డీఎం లావణ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, మార్కెట్ చైర్మన్ భీములు, వైస్ చైర్మన్ గిరిప్రసాద్‌రెడ్డి, సర్జఖాన్‌పేట్ మాజీ సర్పంచ్ హరీష్, నాయకులు నాగులపల్లి నరేందర్, సుధాకర్‌గౌడ్ తదితరులున్నారు.

అదేవిధంగా, మద్దూర్ కాచెరువులో 60 వేల చేప పిల్లలను కాడా అధికారి వెంకట్‌రెడ్డి విడుదల చేశారు. మద్దూర్ మునిసిపాలిటీ పరిధిలోని వివిధ చెరువుల్లో పెంచడానికి ఒక లక్షా 29 వేల చేప పిల్లలను మత్స్యకారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు నర్సింహ, మార్కెట్ చైర్మన్ భీములు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు రఘుపతిరెడ్డి, ఫిషరీస్ డిప్యూటీ డైరెక్టర్ ఖదీర్‌అహ్మద్, జిల్లా అధికారి రెహమాన్, మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్, అధికారులు ఉన్నారు.

గుండుమాల్ పెద్ద చెరువులో 54 వేల చేప పిల్లలను కాడా అధికారి వెంకట్‌రెడ్డి విడుదల చేశారు. అంతకుముందు ఆయన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 67 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, గుండుమాల్ మాజీ సర్పంచు సురేష్‌రెడ్డి, మత్స్యకార సంఘం అధ్యక్షుడు డీజీ.కృష్ణయ్య తదితరులున్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నర్వ : మండల కేంద్రంలోని రైతువేదికలో 99 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్యసాగర్ మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి రవీందర్‌రెడ్డి, నాగన్నగారి వివేకవర్ధన్‌రెడ్డి, శరణప్ప, ఆంజనేయరెడ్డి, ఫజల్, సుధాకర్‌రెడ్డి, శేఖర్, రాజారెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.



నర్వ రైతువేదికలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, అధికారులు

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

» ఎంపీడీవో శ్రీధర్



కబడ్డీలో తలపడుతున్న విద్యార్థులు

మద్దూర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీడీవో శ్రీధర్ అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ హెచ్ఎస్‌లో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 బాలబాలికల కబడ్డీ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిన క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. పాఠశాల హెచ్ఎం సవిత, ఫిజికల్ డైరెక్టర్ వెంకటప్ప, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మరికల్‌లో వాహనాల తనిఖీ

మరికల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్ఐ మసూద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది జకాస్, రమేష్, భరత్ తదితరులున్నారు.

రేపు సత్యసాయి జయంతి

కోస్గి రూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి శతవర్ష జయంతి వేడుకలు గురువారం కోస్గిలోని జాంద్ర కమ్యూనిటీ హాలులో నిర్వహించనున్నామని సత్యసాయి సేవా సమితి మండల కన్వీనర్ విష్ణుప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు దుపట్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

శిలాఫలకంతోనే సరిపెట్టారు..

» శంకుస్థాపనకే పరిమితమైన మార్కెట్ నిర్మాణం

» తైబజార్‌తో పంచాయతీకి ఆదాయం

» వసతులు, సౌకర్యాల లేమితో ఇబ్బంది పడుతున్న వ్యాపారులు, ప్రజలు



వర్షంలో కొనసాగుతున్న సంత (ఫైల్)



శంకుస్థాపన చేసిన శిలాఫలకం

మరికల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): నాలుగు మండలాలకు కేంద్ర బిందువుగా ఉన్న మరికల్ మండలంలో కూరగాయాల మార్కెట్ నిర్మాణం శంకుస్థాపనకే పరిమితమైంది. మార్కెట్ నిర్మాణానికి 2020, ఆగస్టు 30న అప్పటి మంత్రి శ్రీనివాస్‌గౌడ్, అప్పటి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ.30 లక్షలు కేటాయించింది. అయితే, నాటి నుంచి నేటి వరకు కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టకపోవడంతో శంకుస్థాపనకే పరిమితమైంది.

మండలంలో ప్రతీ సోమవారం జరిగే సంతకు ఇతర గ్రామాల నుంచి రైతులతో పాటు, కొనుగోలుదారులు అధిక సంఖ్యలో వస్తుంటారు. అయితే సంతబజారులో మరుగుదొడ్లు, నీటి వసతి లేకపోవడంతో క్రయ విక్రయదారులతో పాటు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక మహిళల ఇబ్బందులు చెప్పనలవి కావు. తైబజార్ వసూలు చేస్తున్న రుసుము వినియోగంపై ఎటువంటి స్పష్టత లేకపోవడంతో వ్యాపారుల్లో ఆగ్రహం నెలకొంది. సంతలో ఎండ వచ్చినా, నీడ లేకపోవడం, వర్షం పడ్డా మురుగు నీరులో నిలబడి, కూర్చుని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతలో నీటి సౌకర్యం, షెడ్లు, చెత్త తొలగింపు, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక వసతులు లేవని, విషయాన్ని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోవడం లేదని వారు పేర్కొన్నారు.

నిరుపయోగంగా వైకుంఠధామాలు



బోగారంలో పిచ్చి మొక్కలు మొలిచిన వైకుంఠధామం

గుండుమాల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీల్లో గత ప్రభుత్వం లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠధామాలు నిరుపయోగంగా ఉన్నాయి. ప్రతీ గ్రామంలో గ్రామ శివారున నిర్మించిన వీటిని సాధారణ ప్రజలు ఏ మాత్రం వాడుకోవడం లేదు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లోని వైకుంఠధామాల వద్ద పిచ్చిమొక్కలు మొలిచి వృథాగా తయారయ్యాయి. సొంతంగా వ్యవసాయ పొలాలు లేని నిరుపేదల్లోని ఇంట్లో వారెవరైనా చనిపోతే దహన సంస్కారాలకు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో గత ప్రభుత్వం వీటిని నిర్మించింది. నిర్మించినప్పటి నుంచి పేరుకు మాత్రమే ఉంది. గ్రామాల్లో గతం నుంచి ఉన్న బొందలగడ్డ ప్రాంతంలోనే పలువురు దహన సంస్కారాలను నిర్వహిస్తున్నారు. వాస్తవానికి పంచాయతీలోని సిబ్బంది దగ్గర ఉండి వ్యవసాయ పొలం లేని నిరుపేదల కోసం కట్టించిన వైకుంఠధామం వద్ద దహన సంస్కారాలు చేయించాలని కొన్ని నిబంధనలు ఉన్నాయి. అయితే ఆ నిబంధనలపై అధికారులు అవగాహన కల్పించకపోవడంతో గ్రామస్థులెవరూ పట్టించుకోవడం లేదు.

పాఠశాలలకు వంట సామగ్రి పంపిణీ



జడ్పీహెచ్ఎస్‌లో వంట సామగ్రి పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నయ్యసాగర్

నర్వ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన వంట సామగ్రిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్యసాగర్ మంగళవారం హెచ్ఎంలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించేలా హెచ్ఎంలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల అక్కడక్కడ మధ్యాహ్న భోజనంలో పురుగులు వచ్చిన సంఘటనలు జరిగాయని, అవి పునరావృతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రాంరెడ్డి, ఉన్నత పాఠశాల హెచ్ఎం మధుసూదన్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వేణుగోపాల్‌రెడ్డి, మండల నాయకులు మాదిరెడ్డి రవీందర్‌రెడ్డి, శరణప్ప, అయ్యన్న, గడ్డం నర్సింహ, శేఖర్‌రెడ్డి, సంజీవరెడ్డి, బాలస్వామి, రాయికోడ్ మల్లేష్, నర్సింహ, అజయ్, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్షంతో తరగతి గదిలోనే మధ్యాహ్న భోజనం



తరగతి గదిలోనే భోజనం చేస్తున్న విద్యార్థులు

దామరగిద్ద, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని తరగతి గదిలోనే చేశారు. పాఠశాలకు వరండా లేకపోవడం, మధ్యాహ్నం ఏకధాటిగా వర్షం రావడంతో విద్యార్థులు భోజనం చేసేందుకు ఇబ్బందులు పడ్డారు. 180 మంది విద్యార్థులు తరగతి గదుల్లోనే కూర్చొని భోజనం చేశారు. వంట గది కూడా అసంపూర్తిగా ఉండడంతో ముసురు వర్షంలోనే కట్టెలతో వంట చేశారు. సోమవారం సైతం ఇదే పరిస్థితి ఎదుర్కొన్నామని ఉపాధ్యాయులు, విద్యార్థులు పేర్కొన్నారు. అధికారులు స్పందించి విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

బీసీ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జేఏసీ నాయకులు

నారాయణపేట న్యూటౌన్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశంలో 42 శాతం బీసీ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ బి.వీరేశ్, నాయకులు నరేష్, ఈశ్వర్, శివకాంత్‌గౌడ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వారు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి షెడ్యూల్ అమలయ్యేంత వరకు కేంద్రంపై వత్తిడి చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని నామినేటెడ్ పోస్టులు కమిషన్ బోర్డులు, సలహా మండలి 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలన్నారు. జేఏసీ నాయకులు మహేష్‌గౌడ్, అంజి, జి.శివరాజ్, డేవిడ్, మల్లికార్జున్, వేణు, మహారాజు, అశోక్ తదితరులున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



మంత్రి వాకిటి శ్రీహరి పీఏ తిమ్మప్పకు వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మక్తల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మంత్రి వాకిటి శ్రీహరి పీఏ తిమ్మప్పకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, ఉపాధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఆరు, ఏడు సంవత్సరాల నుంచి స్కాలర్‌షిప్ అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.6300 కోట్ల బకాయిలు ఉన్నట్లు తెలిపారు. దసరాకు విడుదల చేస్తామన్న రూ.1200 కోట్ల బకాయిలు దీపావళి వచ్చినా ఇవ్వలేదన్నారు. దీంతో కళాశాలలు, హాస్టళ్లలో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చింటు, వెంకటేష్ తదితరులున్నారు.

పీఎంశ్రీ పాఠశాలల హెచ్‌ఎంలకు విశేష గౌరవం



పెద్దకడుమూర్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న విద్యా సంచాలకులు

నర్వ/మద్దూర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా నర్వ మండలం పెద్ద కడుమూర్ జడ్పీహెచ్ఎస్, మద్దూర్ మండలంలోని పెదిరిపాడ్ పీఎంశ్రీ ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు విశేష గౌరవం లభించింది. పాఠశాలల్లో ఉపాధ్యాయులు చేసిన కృషిని గుర్తిస్తూ మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన పీఎంశ్రీ పాఠశాల సమాఖ్య సమావేశంలో విద్యా సంచాలకుడు నవీన్ నికోలస్ వారిని ఘనంగా సన్మానించి, అభినందించారు. పెద్దకడుమూర్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం భాగ్యలక్ష్మి పాఠశాలలో చేపట్టిన విద్యార్థి కేంద్రిత బోధన పద్ధతులు, పాఠశాల శుభ్రత, హరిత కార్యక్రమాలు చేసి పాఠశాలను ఆదర్శంగా నిలిపారు.

అలాగే, మద్దూర్ మండలంలోని పెదిరిపాడ్ పీఎంశ్రీ ఉన్నత పాఠశాల రాష్ట్రంలోని మల్టీ జోన్-2లో పీఎంశ్రీ 10 ఉత్తమ పాఠశాలల్లో ఒకటిగా ఎంపికైంది. కార్యక్రమంలో అధికారులతో పాటు, జిల్లాలోని 19 పీఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యా సంచాలకులు నవీన్‌నికోలస్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న పెదిరిపాడ్ హెచ్ఎం బాలకిష్టప్ప

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

మక్తల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అంగన్‌వాడీ లక్ష్మీ 2వ కుమారుడు రాఘవేంద్ర ఓ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఈ విద్యార్థి నరాల నొప్పితో బాధపడుతున్నాడు. జీవితంపై విరక్తి చెంది ఈ నెల 1న క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన తల్లి వెంటనే మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించింది. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడినుంచి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. విద్యార్థి తండ్రి రాఘవేంద్ర గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మీరెడ్డి తెలిపారు.